www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
ఆదివారం 23, జూన్ 2024 పేజీలు : 4

## పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి

సరకుల అక్రమ రవాణా జరుగకుండా కఠినంగా వ్యవహరించి అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై దృష్టి సారించి జిల్లాలోని టాస్క్ ఫోర్స్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని, ఎరువుల, విత్తనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ

మిగతా2 లో..



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



2లో..

- ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి...
- రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క.

**మహబూబాబాద్/గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా,ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల సమీక్షా సమావేశానికి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ముఖ్య అతిదిగా రాష్ట్ర మంత్రి డాక్టర్ దనసరి అనసూయఏ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మహబూబాబాద్ శాసనసభ సభ్యులు డాక్టర్ భూక్య మురళీ నాయక్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మునిసిపల్ చైర్ పర్సన్ డాక్టర్ పాల్వాయి రాం మెహన్ రెడ్డి లతో కలిసి సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, గ్రామాల్లో ప్రత్యేక అధికారుల ద్వారా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రజల సమస్యలను పరిష్కరించేలా సమీక్షలు నిర్వహించి, టార్గెట్ లను నిర్దేశించుకొని పనిచేయాలని, ప్రభుత్వ పథకాలు న్యాయంగా లబ్ధిదారులకు అందేలా, స్మార్ట్ గా ఆలోచించి టెక్నీకల్ గా పనిచేయాలని అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా ఉత్తమ విద్యను అందించే విధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రతీ పాఠశాలలో మత్తు పదార్థాల పై అవగాహన తరగతులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఐ.టి.డి.ఏ పరిధిలోని మండలం కేంద్రాలలో గురుకులాలు, ఏకలవ్య పాఠశాలలో ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలలో చుట్టు పరిసరాల పరిశు భ్రత పై దృష్టి సారించాలని, రోజు వారీగా హాస్టళ్లను తనిఖీ చేయాలని , అదేవిధంగా ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటించి విద్యాబోధన, నాణ్యమైన భోజనం అందించాలని అన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**



విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) జూన్ 22: విద్యార్థులు చదువు పట్ల ఇష్టం పెంచుకొని ఉత్తమ ఫలితాలు సాధించి అత్యుత్తమ స్థాయికిఎదగాలని కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో లో కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ శనివారం అధికారులతో కలిసి సందర్శించారు: విద్యార్థులకు అందిస్తున్న బోజనం, ఇతర వసతులసౌకర్యాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ మాట్లాడుతు ప్రభుత్వం నిరుపేద విద్యార్థినులకు అన్ని వసతులు కల్పించి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికికేజీబీవీలను ఏర్పాటు చేసిందని, ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని పదవ తరగతి వంద శాతం ఫలితాలతో 10 జీపిఏ సాధించాలన్నారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ విద్యాలయం తరగతి గదులలోవిద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు.

2లో..

## ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

- హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద
- మనిషి మంచి ఆరోగ్యంతో ఉండటమే అసలైన సంపద
- క్యాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే నయం చేయడం సులభం
- పెద్దపల్లి జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంప్ ను ప్రారంభించిన హై కోర్టు జడ్జి

2లో



**పెద్దపల్లి ప్రతినిధి, అక్షరం న్యూస్:** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నంద తెలిపారు. శనివారం రోజున పెద్దపల్లి జిల్లా న్యాయాధికారుల సమీక్షా సమావేశానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ సూరేపల్లి నందకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా అండ్ సెషన్స్ జడ్జి డాక్టర్ డి.హేమంత్ కుమార్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లకిడి భాస్కర్, జనరల్ సెక్రటరీ కోటగిరి శ్రీనివాస్, ఇతర న్యాయవాదులు, సుల్తానాబాద్, గోదావరిఖని బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులు ఘన స్వాగతం పలికారు. అనతంరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన హై కోర్ట్ జడ్జ్ తరువాత కోర్టు ప్రాంగణంలో మొక్కను నాటారు.

## పెద్దపల్లి మినీ ట్యాంకు బండ్ సందర్శించిన హైకోర్టు జడ్జి



2లో..

**పెద్దపల్లి టౌన్ జూన్ 22 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి పట్టణంలోని ఎల్లమ్మ గుండమ్మ చెరువును సందర్శించారు హైదరాబాద్ హైకోర్టు జడ్జి సూరపల్లి నంద శనివారం రోజున పెద్దపల్లికి విచ్చేసిన సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమతారెడ్డి పూల బొకే శాలువతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు అనంతరం జడ్జితో కలిసి చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి పెద్దపల్లి పట్టణంలోని కంచర్ బావి ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువు మున్సిపల్ ఆధ్వర్యంలో ఆధునికీకరణ పనులను పిల్లల పార్క్ తదితర అంశాలను హైకోర్టు జడ్జికి తెలియజేశారు .

## ఇంటి స్థలం దక్కే వరకు పోరాడుదాం

**- సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి**



**ములుగు/నూగూరు వెంకటాపురం/జూన్ 22/అక్షరం న్యూస్:** ఆదివాసీ కుటుంబాలకు ఇంటి స్థలం దక్కే వరకు ప్రభుత్వం పై పోరాటం చేద్దామని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి,ములు గు జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బీరెడ్డి సాంబ శివ అధివాసీలకు హామీ నిచ్చారు.ములుగు జిల్లా వెంకటాపురం మండలం బోదాపురం పంచాయితీలోని ప్రభుత్వ స్థలంలో 150 కుటుం బాలకు చెందిన గిరిజనులు ఇంటి స్థలం కోసం పాకలు వేశారు.నాలుగు రోజులుగా ఆదివాసీలు చేస్తున్న గుడిసెల పోరాటం లో శనివారం నాడు సీపీఐ(ఎం)రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి ,బీరెడ్డి సాంబశివలు సందర్శించి వారి పోరాటా నికి సీపీఐ(ఎం)పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు వేలాది ఎకరాలు దారా దత్త%శీ% చేస్తున్న ప్రభుత్వాలు నిరుపేదలకు సెంటు భూమి నీడ కోసం ఇవ్వడానికి ఇబ్బందులు పడుతుందని విమర్శించారు.ఆదివాసీలకు ఇంటి స్థలందక్కేవరకు వారుచేస్తున్న పోరా టానికి సీపీఎం పార్టీ అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు కట్లనర్సింహ చారి,పర్షిక కృష్ణ, పండా శ్రీను,తోట పల్లి రాము,ఆదివాసీలు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష లీకేజీ దోషులను కఠినంగా శిక్షించాలి



**- నీట్ పరీక్ష నిర్వహణ రాష్ట్ర ప్రభుత్వాలకి అప్పగించాలి...**

**- సిపిఐ రాష్ట్ర సమిత సభ్యులు కట్టెబొయిన శ్రీనివాస్...**

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 22/అక్షరం న్యూస్:** నీట్ పరీక్ష లీకేజీ పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి దోషులను కచ్చితంగా కఠినంగా శిక్షించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ డిమాండు చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ మండల కౌన్సిల్ సమావేశం భీముడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుల కట్టెబొయిన శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన నీట్ పరీక్ష లీకేజీ పై తక్షణమే నరేంద్ర మోడీ ప్రభుత్వం స్పందించి నిందితుల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. నీట్ పరీక్ష రద్దుచేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.దేశ భవిష్యత్తుతో యువకుల నిరుద్యోగుల జీవితాలతో మోడీ చేలగాటమాడడం సరికాదన్నారు. దేశ భవిష్యత్తు తీర్చిదిద్దే విద్యార్థుల పరీక్షలలో ఎన్ టీ ఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైన పద్ధతి కాదన్నారు. బిజెపి అధికారంలో ఉన్నటువంటి రాష్ట్రాల్లోనే ఎందుకు పేపర్ లీకేజీలు అవుతావని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగా పరీక్ష కన్నా ఒక్క రోజు ముందే బీహార్, గుజరాత్, హర్యానా రాష్ట్రాలలో ఒక్కొక్క విద్యార్థి దగ్గర 10 లక్షల రూపాయల డబ్బులు తీసుకొని పేపర్ల లీకేజ్ చేయడం అంటే పూర్తిగా కేంద్ర ప్రభుత్వం కనుసన్నల్లోనే ఈ వ్యవహారం అంతా జరిగిందనీ అనిపిస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించడం వల్ల 24 లక్షల మంది విద్యార్థులు జీవితాలు అగమ్య గోచరంగా మారాయని, మళ్లీ నీట్ పరీక్షలు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించి, ఆయా విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల నిరుద్యోగులను ఐక్యం చేసి పార్లమెంటు ముట్టడి చేస్తామని హెచ్చరించారు .

ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,రాగం రమేష్, బట్టు వీరన్న,డి.వీరన్న, కట్టే బోయిన బిక్షమయ్య, గుగులోతు భీమ్లా, తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠధామం విధ్వంసంపై అనుమానాలు ఎన్నో..






**ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని గుంపుల గ్రామంలో వైకుంఠధామాన్ని గుర్తుతెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే ధ్వంసం చేశారని గ్రామ లో జోరుగా చర్చ జరుగుతుంది స్మశాన వాటికను ధ్వంసం చేసి ఏం సాధించారు చెప్పాలని పలువురు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏదైనా గ్రామానికి సాధించాలంటే మంచి ఉద్దేశంతో మంచి పనులు చేయాలి తప్ప ఇలాంటి తప్పుడు వ్యవస్థతో ప్రజల మనోభావాలను దెబ్బతీయడం ఎంతవరకు సమంజసం అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో వైకుంఠధామాన్ని మార్చేందుకు చర్చ వచ్చిన మాట నిజమేనని కానీ ఇలా చేయడం దుర్మార్గం అని లక్షలు ప్రజాధనాన్ని వృధా చేయడం ఎంతవరకు న్యాయమని పలువురు నిలదీస్తున్నారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి నీ వివరణ అడగగా ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చర్యలు తప్పవు అని ఎస్సై అశోక్ రెడ్డి అన్నారు. గ్రామ కార్యదర్శి నవ్య తాళ్లపల్లి ఇచ్చిన ఫిర్యాదుతో సంఘటన స్థలానికి చేరుకొని విధ్వంసం చేసిన వైకుంఠధామాన్ని పరిశీలన చేశామని దీనిపై కేసు నమోదు చేసి దోషులను పట్టుకొని త్వరలోనే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు . ఎంపీడీవో జి తిరుపతిని అక్షరం ప్రతినిధి వివరణ అడగగా కొంతమంది ఉద్దేశపూర్వకంగానే భారీ యంత్రంతో వైకుంఠధామాన్ని కూల్చివేయడం జరిగిందని ఆ విషయం పై అధికారులకు ఈజీఎస్ పిడికి సమాచారం ఇచ్చామని పై అధికారులు దానిపై సమగ్రమైన విచారణ చేసి దోషులను పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ ఆస్తులను విధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి ఒక్క సామాన్యుడికి అంతక్రియలు చేయడం కోసం అందుబాటులోకి తెచ్చిన వైకుంఠధామాన్ని కూల్చిపెట్టిన సంఘటన ఇప్పటివరకు ఏ ప్రజాప్రతినిధి కూడా ఖండించకపోవడం ఏంటాని ప్రజలు ఆచార్యానికి గురవుతున్నారు.



# రైతుల రుణమాఫీ చేయడం పట్ల స్వీట్ల పంపిణీ



**జ్యోతి నగర్ జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్** : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడానికి క్యాబినెట్ నిర్ణయం కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం గోదావరిఖని చౌరస్తాలో స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు సుధాకర్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆయన అక్కడ ఉన్నవారందరికీ స్వీట్లు తినిపించారు. ఈ కార్యక్రమంలో మహంకాళి స్వామి కొలిపాక సుజాత బొంతల రాజేష్ బొమ్మక సంజీవ్ తిప్పార సుదర్శన్ బాల్ అంకుష తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి

**- 2.50లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జూన్ 22:** మండలంలో ని వెల్ది గ్రామానికి చెందిన కొయ్యడ రచన అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే దృషికి రావడంతో వారికీ ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా 2లక్షల 50వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ఆరోగ్య శ్రీ లో వర్తించని వ్యాధులకు, ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు వైద్యానికి అయ్యే ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సకు తగిన ఆర్థిక సాయం బాధితులకు అందిస్తోందని అన్నారు. ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి రాంబాబు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటా..



**- గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి**

**శేరిలింగంపల్లి జూన్ 22 అక్షరం ప్రతినిధి :** గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని ఖాజాగూడ లో గల సాయి ఐశ్వర్య కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు కలిసితో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకునీ, సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా తమ కాలనీలో భూగర్భడ్రైనేజీ, మంచినీటి సరఫరా పూర్తయిన ప్రాంతాల్లో సీసీ రోడ్డులు రోడ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉన్న మురుగు నీటి కాలువ వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవటం జరుగుతుందని, సరైన చర్యలు తీసుకోకపోవటం, శుభ్రం చెయ్యకపోవటం వల్ల తరచూ అనారోగ్య పాలుకావాల్సి వస్తోందని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకుని వచ్చారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరారు. వెంటనే తగు చర్యలు తీసుకోని, మురుగు కాలువ పనులు చేపడాతమని కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గచ్చిబౌలి డివిజన్ కార్పొరోటర్ గంగాధర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో జి.హెచ్.ఎం.సి, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, సాయి ఐశ్వర్య రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసిషన్ కమిటీ సభ్యులు, ప్రభాకర్ ,అమిత్ భరద్వాజ్, భాగ్య లక్ష్మి, నర్సింహా మూర్తి, అశోక్ రాజు, రమణి రామ చంద్ర రావు, విజయ కుమార్, రమణి, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు రామ్ చందర్ రావు చిట్టి బాబు మహేష్, ఈశ్వర్, శ్రీధర్, విజయ్, సతీష్ చంద్ర మురళి, అతుల్, మనీష్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు శివ సింగ్ , తిరుపతి సీనియర్ నాయకులు, సుధాకర్ రాజేష్, అరుణ్ కృష్ణ బన్నీ, కిశోరె ఈశ్వరయ్య, సతీష్ నర్సింగ్ నాయక్,స్థానిక నేతలు, సాయి ఐశ్వర్య కాలనీ వాసులు, సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలో 4వ తరగతి ప్రవేశం కొరకు ఎంపిక పోటీలు



**ఓదెల/ పెద్దపల్లి జూన్ 22(అక్షరం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న హకీం పేట, మేడ్చల్, కరి%శీ%నగర్ క్రీడా పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరంగాను 4వ తరగతికి ప్రవేశ కొరకు మండలంలో కనగర్తి దాసరి హనుమయ్య జిల్లా పరిషత్ పాఠశాల నందు దరఖాస్తు చేసుకోవాలని నీవు ఆరేపల్లి రాజయ్య తెలియజేశారు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ

క్రీడా పాఠశాలలో ప్రవేశం పొందగోరు విద్యార్థులకు అరహాతలు

1. వయస్సు: 01-09-2015 నుండి 31-08-2016 మాధ్య జన్మించి,
2. 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులు.

పై అర్వాత గల విద్యార్థులకు 3 దశలలో '7' రకాల బ్యాటరి పరీక్షలు నిర్వహించి, ఆ పరీక్షలో వచ్చిన మార్కుల ఆధారంగా జిల్లా స్థాయికి ఎంపిక చేయబడుతారు.మండల స్థాయి ఎంపిక పోటీలు లి24.06.2024లి లిసోమవారంలి రోజున దాసరి పద్మ - హనుమయ్య జిల్లా పరిషత్ పాఠశాల కనగర్తి నందు ఉదయం 10.00 గంటలకు ఒరిజినల్ ఆధార్ కార్డు, 4వ తరగతి స్టడీ సర్టిఫికెట్ , రెండు పాస్పోర్టు సైజు పోటీలతో హాజకు కావలెను. అని ఓదెల మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య తెలిపారు. ఈ సమావేశంలో ఓదెల మండలానికి ప్రమోషన్సలో వచ్చిన ఫిజికల్ డైరెక్టర్ లు జె.శ్రీవిష్ణు, వి. హరి కృష్ణ, కె. రాజేందర్ రెడ్డి, పి సదానందంలకు శుభాక్షాంలు తెలియజేస్తూ మండలంలోని విద్యార్థులు ఫిటికల్ డైరెక్టర్ ల యొక్క సేవలు వినియోగించుకొని ఉత్తకు ప్రతిభ చూపాలి అని కోరారు. యిట్టి సమావేశంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల కనగర్తి హెచ్ఎం వి మండల పి ఈ టి లు స్వరూప, కుమార్ పాల్గొన్నారు.

## భర్తను రోకలి బండతో కొట్టి చంపిన భార్య



**నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి జూన్ 22(అక్షరం న్యూస్):** ఏడు అడుగులు నడిచి కడదాకా కలిసి జీవిన ప్రయాణం కొనసాగిస్తామని అగ్ని సాక్షిగా ప్రమాణం చేసిన భార్య . భర్త ను కడతేర్చిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి మండలం పరిధిలోని అనంత సాగర్ గ్రామానికి చెందిన బెల్లె శ్రీను (48) అనే వ్యక్తిని అతని భార్య రాములమ్మ రోకలి బండతో తలపై కొట్టి చంపిందని ఎస్ ఐ తెలిపారు.మృతుడు శ్రీను మద్యానికి బానిసై ఏపని చెయ్యకుండా ఇంటిదగ్గర ఉండటంతో శుక్రవారం రాత్రి సుమారు 10 గంటల సమయంలో భార్యాభర్తలిద్దరి మద్య గొడవ జరిగింది ఈ గొడవ లో భార్య రాములమ్మ రోకలి బండతో భర్త శ్రీను తలపై కొట్టగా బలమైన రక్త గాయమై మృతి చెందాడు మృతుని కుమారుడు శివ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## బూడిద వినియోగంపై ఎన్టిపిసి రామగుండం ప్రత్యేక శ్రద్ధ..

**- పర్యావరణ పరిరక్షణ కు అన్ని చర్యలు**

**జ్యోతి నగర్ జూన్ 22 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి రామగుండంలో బూడిద వినియోగంపై కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ నిబంధనలకు అనుగుణంగా అన్ని చర్యలు తీసుకుంటుందని అధికార ప్రతినిధి తెలిపారు. బూడిద వినియోగంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉపయోగిస్తున్నామని పేర్కొన్నారు. బూడిద వినియోగంలో పారదర్శక పద్ధతులు వినియోగిస్తున్నామని టెండర్లు కూడా అదే విధంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎన్ టి పి సి నిబంధనలను అనుసరించి తనిఖీలు ఇతర చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఎన్టిపిసి లో వెలువడే ఫ్లై యాష్ బాటమ్యాష్ వినియోగానికి గత 30 ఏళ్లుగా అనేక చర్యలు నిబంధనల ప్రకారం చేస్తున్నామని తెలిపారు.